కొనుగోళ్లలో జాప్యం.. తడిసిన ధాన్యం

• బోయినపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వర్షానికి తడిసిన ధాన్యం • తేమశాతం వచ్చినా కొనుగోలు చేయని వైనం • వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని రైతుల డిమాండ్

బోయినపల్లి: మరో ఐదు లారీల లోడ్ ధాన్యం కొనుగోలు చేస్తే కొనుగోళ్లు ముగిసేవి. సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బోయినపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పలువురు రైతుల ధాన్యం తడిసింది. తేమ శాతం వచ్చినా ప్యాడీ సెంటర్ నిర్వాహకులు బార్‌దాన్ ఇవ్వక, తూకం వేయకపోవడంతో ధాన్యం తడిసి పోయిందని రైతులు వాపోతున్నారు. బోయినపల్లికి చెందిన కొనుకటి నరేందర్‌రెడ్డి, రామన్నపేటకు చెందిన చింతలపల్లి భాస్కర్‌రెడ్డి అనే రైతులకు చెందిన ధాన్యం తేమశాతం వచ్చినప్పటికి కొనుగోలు చేయక పోవడంతో వర్షానికి తడిసినట్లు వారు ఆరోపించారు. సెంటర్ నిర్వాహకుల జాప్యంతో కొనుగోళ్లు జరగలేదని, కొర్రీలు లేకుండా ధాన్యం మొత్తం కొనాలని రైతులు డిమాండ్ చేశారు.


తడిసిన ధాన్యం చూపుతున్న నరేందర్ రెడ్డి

బార్‌దాన్ ఇవ్వలే



బోయినపల్లి మార్కెట్ యార్డుకు 200 క్వింటాళ్ల మేర ధాన్యాన్ని తీసుకువచ్చి నెలక్రితం ఆరబోశా. పదిరోజుల క్రితం తేమశాతం రాగా కుప్ప పోశాను. కాంటా పెట్టాలని బార్‌దాన్ ఇవ్వమంటే ఇవ్వలేదు. దీంతో వర్షానికి ధాన్యం తడిసింది.
– కొనుకటి నరేందర్‌రెడ్డి, బోయినపల్లి

కొనుగోళ్లలో జాప్యంతోనే..



ఐదు లారీల లోడు ధాన్యం కాంటా పెడితే కొనుగోళ్లు మొత్తం పూర్తయ్యేవి. వర్షానికి రైతుల ధాన్యం తడిసింది. ఆరబోసిన 200 క్వింటాళ్ల మేర ధాన్యం తేమశాతం వచ్చి వారం రోజులైనా కాంటా పెట్టలేదు. వర్షపునీరు ధాన్యం కుప్పల చుట్టూ నిలిచింది.
– చింతలపల్లి భాస్కర్‌రెడ్డి, రామన్నపేట, బోయినపల్లి

క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన టీజీవో కార్యవర్గం

సిరిసిల్ల: జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) నూతన కార్యవర్గం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ నూతన టీజీవో కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌ను టీజీవో కార్యవర్గం సన్మానించింది. టీజీవో జిల్లా అధ్యక్షుడు సమరసేన, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లు ప్రారంభం



వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవల్లో భాగంగా రుద్రంగి, కోనరావుపేట మండలాలకు మంజూరైన అంబులెన్స్‌లను మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. మున్సిపల్‌లో పనిచేసే సిబ్బందికి మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్ ప్రారంభించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, నాయకులు గొట్టె రుక్మిణి,కే. బాల్‌రెడ్డి, ములికె నవీన్,బైరగోని నందూగౌడ్, గంగయ్య, రవీందర్‌రెడ్డి, సదా నందం, రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

వేములవాడలో వర్షం



వేములవాడ: వేములవాడలో మంగళవారం వేకువజామున ఓ మోస్తరు వర్షం కురిసింది. ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వర్షంతో పలువురు చిరువ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడ్డారు.

15 మందికి కు.ని ఆపరేషన్లు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం 15 మందికి కు.ని ఆపరేషన్లు 15 చేసినట్లు జిల్లా వైద్యాధికారి వసంతరావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన వారికి ఆపరేషన్లు చేసినట్లు పేర్కొన్నారు.

అక్రమాలకు పాల్పడితే జైలు తప్పదు


మాట్లాడుతున్న మునిగెల రాజు

తంగళ్లపల్లి: ఏ పార్టీ వారైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే జైలు తప్పదని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గుగ్గిళ్ల అభినయ్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులకు సత్తా ఉంటే రానున్న సర్పంచ్ ఎన్నికల్లో గెలిచి చూపించాలన్నారు. జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు దళితులకు ఏం చేశాడని ఏఎంసీ డైరెక్టర్ అరెపల్లి బాలు ప్రశ్నించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, గ్రామ శాఖల అధ్యక్షులు తరుణ్, మణికుమార్, గోవు తిరుపతి యాదవ్, భాను, బాలు, నాగరాజు, బండి యోగి, అనీఫ్ తదితరలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కారుపై ఎమ్మెల్యే స్టిక్కర్

వేములవాడఅర్బన్: బోయినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శనకు వచ్చిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కారుకు ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటంతో పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. మాజీ ఎమ్మెల్యే అయినా ఇంకా ఎమ్మెల్యే అని స్టిక్కర్ తీయకపోవడంతో పలువురు అశ్చర్యపోయారు.

విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ



తంగళ్లపల్లి: మండలంలోని తాడూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు మంగళవారం సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ ఇచ్చినట్లు హెచ్‌ఎం బూర రవీందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు స్వీయ రక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అధైర్యపడొద్దు


వేములవాడ రూరల్ : మాట్లాడుతున్న పట్టణ సీఐ వీరప్రసాద్


కోనరావుపేట : కనగర్తిలో ర్యాలీ తీస్తున్న వికలాంగులు

వేములవాడరూరల్: దివ్యాంగులు మనోధైర్యంతో ఉండాలని పట్టణ సీఐ వీరప్రసాద్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ భవిత సెంటర్‌లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వాహకురాలు కత్తి జయలక్ష్మి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ హాజరై మాట్లాడారు. దివ్యాంగులు ఎన్నో క్రీడల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకున్న వారు ఉన్నారన్నారు. అలాంటి వారికి విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయురాలు అదృష్టంగా భావించాలని ఆయన గుర్తు చేశారు. రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ సంతోష్, ఎంఈవో భూక్య బన్నాజీలు మాట్లాడారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఫిజియోథెరపిస్ట్ మయూరి, ఎమ్మార్సీ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంతో పాటు కనగర్తిలో వికలాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎంపీడీవో శంకర్‌రెడ్డి, వికలాంగుల సంఘం నాయకులు లింగయ్య, ఎల్లె ర వీందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, రాంరెడ్డి, తుదితరులున్నారు.

పండ్లు పంపిణీ

వేములవాడఅర్బన్: పట్టణంలోని భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న వృద్ధులు, వికలాంగులకు మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగుడు ఓదెల నరేశ్ పండ్లు పంపిణీ చేశాడు.

విద్యార్థులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం


విద్యార్థులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

వేములవాడఅర్బన్: గురుకుల పాఠశాలల విద్యార్థులతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. పట్టణంలోని బోయినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంగళవారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడిన అనంతరం మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే గురుకుల పాఠశాలల్లో చాలామందికి ఫుడ్ పాయిజన్ జరిగిందని, 42 మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నరన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


జాతీయస్థాయికి ఎంపికైన గొల్లపల్లి విద్యార్థుల జట్టు

ఎల్లారెడ్డిపేట : ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారంలో ఈనెల 2న నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో మండలంలోని రాచర్లగొల్లపల్లి విద్యార్థుల జట్టు మొదటి స్థానంలో నిలిచింది. పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 26 జట్లు పాల్గొనగా, అందులో తెలంగాణ నుంచి రాచర్లగొల్లపల్లి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ నెల 28న కోయంబత్తూర్‌లో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జట్టును కలెక్టర్, జిల్లా యువజన క్రీడల అధికారి, ఫిజికల్ డైరెక్టర్ అనిల్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సంక్షిప్త వార్తలు

● దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల ఎడ్యుకేషన్: సిరిసిల్ల మండలకేంద్రంలోని కేజీబీవీలో కాంట్రాక్టు ఉపాధ్యాయుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి పావని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంగ్లిష్, హిందీ సబ్జెక్టులు బోధించేందుకు అర్హతగల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈనెల 4నుంచి 6న సాయంత్రం 4 గంటల్లోపు దరఖాస్తులు అందించాలన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ సైన్స్ సీఆర్టీ పోస్టుకు అతిథి అధ్యాపకురాలిగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మ మంగళవారం తెలిపారు. ఆ సక్తిగల మహిళా అభ్యర్థులు పాఠశాల ప్రత్యేకాధికారికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా అభ్యర్థి అయి ఉండి, బీఎస్సీ, బీఈడీ పూర్తిచేసి, టెట్ క్వా లిఫై అయిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

● ఇద్దరికి తీవ్రగాయాలు

వేములవాడఅర్బన్: బైక్ అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన ఇద్దరు ద్విచక్రవాహనంపై వేములవాడకు వెళ్తుండగా వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శివారు వేములవాడ – కరీంనగర్ రహదారిలో బైక్ అదుపుతప్పి కిందపడగా తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

● చికిత్స పొందుతూ మృతి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని కేసీఆర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో నివసించే భవన నిర్మాణ కార్మికుడు కొర్రి నర్సింలు (53) కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ మృతిచెందాడు. నర్సింలు చికిత్స కోసం హైదరాబాద్, కరీంనగర్‌లో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో రూ.6లక్షలవరకు ఖర్చుచేశారు. మంగళవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులున్నారు. బాధిత కుటుంబాన్ని సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి పరామర్శించారు.

● నీటి విడుదలపై ప్రత్యేక సమావేశం

ఎల్లారెడ్డిపేట: సింగసముద్రం నీటి విడుదలపై ఆయకట్టు రైతులు మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న కాల్వల్లోని పూడికతీత పనులు పూర్తికాగానే నీటిని విడుదల చేయాలని రైతులు నిర్ణయించారు. సింగసముద్రం కనెక్టింగ్ కాల్వల చైర్మన్ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో రైతులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. రాచర్ల బొప్పాపూర్ గ్రామం నుంచి వచ్చే కాల్వలో పూడికను జేసీబీతో తీయాలని, దీని ఖర్చును రైతులే భరించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రైతులు గుడి విఠల్‌రెడ్డి, గుడి రవి, గుడి తిరుపతిరెడ్డి, రాగుల తిరుపతిరెడ్డి, ఒల్లాద్రి నారాయణరెడ్డి, చందుపట్ల రా జిరెడ్డి, లద్దునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

సిరిసిల్ల కల్చరల్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. హైదరాబాద్ కళాకారులతో కొత్త బస్టాండ్‌లోని సినారె కళామందిరంలో ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి

సిరిసిల్లటౌన్: గందరగోళ ప్రకటనలతో కాంగ్రెస్ సర్కారు రైతులను ఆగం చేయడం మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం సిరిసిల్ల బీవైనగర్‌లోని పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఇప్పటివరకు కేవలం 70శాతం మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం మాత్రం 100 శాతం పూర్తి చేశామనడం శోచనీయమన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలిగేటి రాజశేఖర్, సీపీఎం నాయకులు నక్క దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి


ప్రజలకు వివరిస్తున్న బ్యాంకు మేనేజర్

చందుర్తి: కేడీసీసీ బ్యాంకు సేవలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంకు చందుర్తి బ్రాంచ్ మేనేజర్ అజయ్‌కుమార్ కోరారు. మండలంలోని బండపల్లిలో కేడీసీసీ బ్యాంకు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకులో డిపాజిటుదార్లకు అత్యధిక వడ్డీ ఇస్తున్నామని, సాధారణ వ్యక్తులకు 7.82 శాతం వడ్డీ ఇవ్వగా, సీనియర్ సిటిజన్లకు 8.35 శాతం వడ్డీ రేటును అందిస్తున్నామన్నారు. అలాగే బంగారు నగలపై రుణాన్ని ఇస్తున్నామని, గోల్డ్ లోన్, వాహన రుణాలను, గృహ రుణాల నిర్మాణానికి , విద్య రుణాలను సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ వి. మహేశ్, సిబ్బంది సందీప్, బాబు, రైతులు, ఉన్నారు.

కరాటేలో శిక్షణ



వేములవాడరూరల్: ఆత్మరక్షణకు కరాటే విద్య నేర్చుకోవాలని ప్రభుత్వం పాఠశాలల్లో శిక్షణ అందిస్తోంది. దీనిలో భాగంగా బాలురతో పాటు బాలికలు కరాటే శిక్షణ నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. బాలికలపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులు ఎదుర్కొనేందుకు, ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని ప్రభుత్వం ప్రత్యేకంగా పాఠశాల స్థాయి నుంచే శిక్షణ అందిస్తున్నారు. ఇందులో ఎల్‌కేజీ నుంచి మొదలుకుని చిన్నారులు రోజు ఉదయమే కరాటే మాస్టర్ వద్ద శిక్షణ పొందుతున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా కరాటే నేర్చుకునేందుకు ఆసక్తి కనబర్చడంతో బాలురతో పాటు బాలికల సంఖ్య పెరుగుతోంది.



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేటలో డ్రైనేజీ అస్తవస్తంగా మారింది. మురుగునీరు వెళ్లేందుకు వీలు లేకుండా పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగింది. ఫలితంగా కాలనీవాసులు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారు. పలుసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. మురుగుకాలువల వెంట పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట సెల్ నంబర్: 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి


మాట్లాడుతున్న గుజ్జుల రాజిరెడ్డి

వీర్నపల్లి: కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను విమర్శించడం సరికాదన్నారు. ఇప్పటికైనా పాలనపై దృష్టిసారించి హామీలు నెరవేర్చాలన్నారు. లేకపోతే ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, తిరుపతి నాయక్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి నివాళి


సిరిసిల్ల టౌన్ : శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ భవనంలో తెలంగాణ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. అనంతరం చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారయణ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, విజయ, విద్యార్థులున్నారు.

ఎల్లారెడ్డిపేట: పోరాట యోధుడు శ్రీకాంతాచారి అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు అన్నారు. శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇక్కడ నాయకులు మీసం రాజం, పందిర్ల పర్శరాములుగౌడ్, సుధాకర్‌రావు, ఎడ్ల లక్ష్మణ్, నర్సింలు, నాగరాజు, శివరామకృష్ణ, జుబేర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులపై సమాచారం ఇవ్వండి




గంభీరావుపేట: ప్రజలు తమ సమస్యలపై నేరుగా పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని, పైరవీకారులను ఆశ్రయించవద్దని, గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ అ న్నారు. పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా బా ధ్యతలు స్వీకరించిన అ నంతరం మాట్లాడారు. గ్రా మాల్లో అపరిచిత వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేసుకోవాలని, చోరీలను అదుపుచేసేందు కు గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. యువత డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి


వేములవాడఅర్బన్: పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కళాకారుల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడారు. ఈనెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని బాగ్ లింగంపల్లి హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సును 33 జిల్లాల కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాములు, దేవయ్య, మనువాడ లక్ష్మీనారయణ, శంకరయ్య, లక్ష్మీరాజం, రవి, వినీత్, రాజేశంగౌడ్, వెంకట్ తదితరులున్నారు.

మాలలను విమర్శించడం మానుకోవాలి


మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

గంభీరావుపేట: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న మాలలను విమర్శించడం మానుకోవాలని జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు. గంభీరావుపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మాలల ఉద్యమాన్ని వివేక్ ఉద్యమంగా అభివర్ణించడం సరికాదన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర, జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్, జిల్లా నాయకులు రెడ్డిమల్ల రాజనర్సు, నల్ల రాజ్‌కుమార్, మండల అధ్యక్షుడు బాబు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



తంగళ్లపల్లి: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నలింగాపూర్, ఇందిరమ్మ కాలనీ గ్రామాల్లో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వర్కల ముత్తవ్వ రూ.60 వేలు, బాలయ్య రూ.30 వేలు, బేతి విజయ రూ.25 వేల విలువైన చెక్కులు పంపిణీచేశారు. మాజీ ఎంపీటీసీ రాము, ప్యాక్స్ డైరెక్టర్ నారయణ గౌడ్, శ్రీరాం నరేష్, గోరింటల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గారడీ

ఇల్లంతకుంట: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల గారడీ ప్రభుత్వమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ కష్టాలు, రైతుబంధు లేదని రుణమాఫీ అమలుకాలేదన్నారు.